# నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు

- ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి, అక్టోబర్19 (ప్రజా జ్యోతి):** నియోజక వర్గం లోని ప్రతి ఒక్కరికి దీపావళి పండుగ సందర్భంగా దీపావళి శుభాకాంక్షలు సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రతి ఒక్కరికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెడుపై మంచి సాధించి,విజయానికి సాంకేతంగా దీపావళి పండుగ జరుపుకోవాలని, ప్రతి ఇంట్లో వెలుగులు విరజిమ్మే విధంగా, సుఖ సంతోషాలతో పండుగ జరుపుకోవాలని, బాణసంచా కాల్చేటప్పుడు ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని, కాటన్ దుస్తులు ధరించి,షూస్ వేసుకొని, పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని బాణసంచా కాల్చాలని సూచించారు. జాగ్రత్తలు పాటిస్తూ ఎవరికి ఒక్కరు కూడా ఇబ్బంది పడకుండా పిల్లల విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## ఖమ్మం

సోమవారం | 20 | అక్టోబర్ | 2025 • పేజీలు : 5



# పాల ఉత్పత్తులతో మధిర నియోజకవర్గం
# మహిళలు దేశానికి ఆదర్శంగా నిలవాలి

- ఇందిరా మహిళా డైయిరీనా చిరకాల వాంఛ
- పథకం అమలుతో పదేళ్ల నా కల నెరవేరింది
- పాల ఉత్పత్తులతో సంవత్సరానికి 1000 కోట్లు మధిర నియోజకవర్గం మహిళలు సంపాదించేలా చర్యలు
- త్వరలో బోనకల్లు మండలంలో ఇందిరా మహిళ డైయిరీ పరిశ్రమ ఏర్పాటు చేస్తాం..

**రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక పాల ఉత్పత్తుల ద్వారా మధిర నియోజకవర్గం మహిళా సంఘాల సభ్యులు భారత దేశానికి ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం మధిర నియోజకవర్గ ఇందిరా మహిళ డైయిరీ లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమాన్ని బోనకల్ లోని శ్రీ షిరిడీ సాయి కమ్యూనిటీ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, ఇందిరా మహిళా డైయిరీ తన చిరకాల వాంఛ అని, ఉమ్మడి రాష్ట్రంలో 2013 సంవత్సరంలో మధిర నియోజకవర్గంలోని 52,000 మహిళా సంఘాల సభ్యులకు రెండు గేదలు కొని వ్వాలని ఆరోజు భావించానన్నారు. అయితే అదే సమయంలో రాష్ట్ర విభజన జరగడం ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం పదేళ్లపాటు ఈ పథకాన్ని పట్టించుకోకపోవడంతో అమలు చేయలేకపోయామన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే మధిర నియోజకవర్గంలో మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో పాటు వారు సమాజంలో పోటీపడి బతకాలని ఈ పథకాన్ని అమలులోకి తీసుకురావడంతో తన చిరకాల వాంఛ నెరవేరింది అన్నారు. ప్రతి మహిళకు రెండు గేదెలను ఇవ్వడంతో పాటు వాటిని కాపాడడానికి వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని, గేదెలు ఉండటం కోసం కొట్టాలు మంజూరు చేయడంతో పాటు, సోలార్ ను కూడా మంజూరు చేస్తామన్నారు.రోజువారి కూలీలకు పనులకు వెళ్లే మహిళలు

మిగతా 2 లో...



# సత్తుపల్లి నియోజకవర్గంలో
# కల్లూరు కు కొంగొత్త సబ్ కలెక్టరేట్...

- రాష్ట్రంలో తొలి ఇంటిగ్రేటెడ్ మోడల్ సబ్ కలెక్టర్ కార్యాలయం నిర్మాణం...
- తుమ్మల ఆలోచనతో కొత్త రూపు సీఎం రేవంత్ తో భేటీకి సిద్ధమైన మంత్రి...
- ప్రభుత్వ భూముల రక్షణకు స్పష్టమైన ఆదేశాలు తుమ్మలకు ప్రతిపాదన అందించిన సబ్ కలెక్టర్
- క్యాంప్ ఆఫీస్ కమ్ రెసిడెన్స్ నిర్మాణానికి రూ 2.50 కోట్లు 10ఎకరాలు రూ. 49 కోట్లతో ప్రతిపాదనలు...
- మంత్రి తుమ్మలకు ప్రతిపాదన అందించిన సబ్ కలెక్టర్ కీలక ఆదేశాలు జారే చేసిన మంత్రి

**కల్లూరు, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి:** రాష్ట్ర వ్యవసాయ శాఖ అమాత్యులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆలోచనతో కల్లూరు లో అన్ని హంగులతో కొత్త ఇంటిగ్రేటెడ్ మోడల్ సబ్ కలెక్టరేట్ కార్యాలయం రూపుదిద్దుకోనుంది. కల్లూరు సబ్ కలెక్టరేట్ వేదికగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట కొలువుదీరనున్నాయి. అన్ని ప్రభుత్వ శాఖలలో ప్రజలకు సమగ్ర సేవలు, సమర్ధవంతమైన పరిపాలన అందించాలనే ఉద్దేశంతో ఈ సబ్ కలెక్టరేట్ ను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగింది. రాష్ట్రంలోనే మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ మోడల్ సబ్ కలెక్టరేట్ గా కల్లూరు సబ్ కలెక్టరేట్ నిలవనుంది. ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కల్లూరు సబ్ కలెక్టర్ ను ఇంటిగ్రేటెడ్ సబ్ డివిజనల్ కలెక్టరేట్ గా ప్రతిపాదన తయారు చేయాలని సబ్ కలెక్టర్ ను ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఆదివారం సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ మంత్రి తుమ్మలకు సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రతిపాదనలు అందించారు. ఈ విషయమై మంత్రి తుమ్మల సీఎం రేవంత్ రెడ్డి తో

మిగతా 2 లో...

## విద్యపై రాజీ లేదు

- బోనకల్ లో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ పనులు పరిశీలన
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక మధిర నియోజకవర్గం బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను పరిశీలించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు. నిర్మాణంలో ఎక్కడ రాజీ పడవద్దని అధికారులకు ఉపముఖ్యమంత్రి సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ ను అనుసంధానం చేస్తూ నిర్మించే రహదారులపై అధికారులతో చర్చించిన ఉపముఖ్యమంత్రి.యంగ్ ఇండియా స్కూల్ కోసం సూచించిన ప్లాన్ ప్రకారం నిర్మాణాలు జరగాలని అన్ని వసతులతో కూడిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. నిర్మాణం కోసం ఉపయోగించే మెటీరియల్ విషయంలో కూడా ఎక్కడ రాజీ పడొద్దని చెప్పారు. నిర్మాణ పనుల్లో మరింత వేగాన్ని పెంచాలని అందుకు అవసరమైన కూలీలను వెంటనే ఏర్పాటు చేసుకోవాలని గుత్తేదారులకు సూచించారు.యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ దశలో ఉన్న పునాదులను దగ్గరుండి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా స్కూల్ కన్ స్ట్రక్షన్ ప్లాన్ ని పరిశీలన చేశారు.నిర్మాణ దశలో ఉన్న పాఠశాల ప్రాంగణాన్ని కలిగి తిరుగుతూ అధికారులతో కలిసి పరిశీలన చేశారు. విద్య అనేది భవిష్యత్తు తరాలకు మనం అందించే ఒక అతిపెద్ద ఆస్తి అని చెప్పారు.తెలంగాణ బిడ్డలకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు శ్రీకారం చుట్టింది.విద్య విషయంలో ప్రజా ప్రభుత్వం ఎక్కడ రాజీ పడబోదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా దీపావళి జరుపుకోవడం మన సంప్రదాయమన్నారు. కుల,మత,వర్గాలకు అతీతంగా అందరినీ ఏకం చేసే పండుగ దీపావళి అని పేర్కొన్నారు. ప్రతి ఇంటా ఈ దీపావళి ఆనంద దీపావళి కావాలని అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని నామ ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలకు నామ సూచించారు. ఈ దీపావళి ప్రజలందరికీ సర్వ శుభాలు, శాంతి సౌభాగ్యాలు ప్రసాదించాలని నామ ఆ భగవంతుని ప్రార్థించారు.

### పాల ఉత్పత్తులతో మధిర నియోజకవర్గం

# మహిళలు దేశానికి ఆదర్శంగా నిలవాలి

(మొదటి పేజీ తరువాయి...)

తాము గేదలు తీసుకుంటే వాటిని ఎవరు చూస్తారు గడ్డి ఎవరు వేస్తారు,దాన ఎవరు వేస్తారు అన్న భావన ఉండవచ్చని, అయితే అందుకోసం మీరు కూలి పనులకు వెళ్లినప్పటికిని గేదెలకు దానా గడ్డి సరఫరా చేయడం కోసం నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడం జరుగుతుందని, వారే వచ్చి సరఫరా చేసేలా ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకోసం ఉపాధి కల్పిస్తున్న యువతకు ట్రాలీ ఆటోలు కూడా ఇప్పిస్తామన్నారు.ప్రతి మండలాన్ని మూడు భాగాలుగా విభజించి, ప్రతి 10 గ్రామాలను యూనిట్ గా ఏర్పాటు చేసి పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని తెలిపారు. అదేవిధంగా భూమి లేకున్నా కూడా గేదెలను మంజూరు చేస్తామని అన్నారు.భూమి ఉన్న నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించేలా వారి పొలాలలో గడ్డిని పెంచిపించి గడ్డిని కూడా సరఫరా చేస్తామన్నారు. ప్రతి నెల గేదెలను వాటి ఆరోగ్యాన్ని పరీక్షించడం కోసం డాక్టర్లు వస్తారని అంబులెన్స్ ఏర్పాటు చేస్తామన్నారు. డాక్టర్లు గేదెల ఆరోగ్యాన్ని పరీక్షించడంతోపాటు గేద ఆరోగ్యం ఎలా ఉంది అనే రిపోర్టు కూడా రూపొందిస్తారని ఎన్ని లీటర్ల పాలు ఇస్తున్నాయని గుర్తిస్తారన్నారు.అదేవిధంగా ప్రతి గేదెకు సంబంధించి హెల్త్ కార్డును అందజేస్తామన్నారు. ప్రతి లబ్ధిదారుడు పాల ఉత్పత్తులు పెంచేలా చూడాలని కనీసం 10 లీటర్లకు పైగా రోజు విక్రయించుకునేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు.బోనకల్లు మండలంలోని ఇందిరా మహిళా శక్తి పాల పరిశ్రమను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.ఈ పరిశ్రమను అమూల్, విజయ డైరీ, హెరిటేజ్ పరిశ్రమల మాదిరిగా బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు ఇక్కడి పాల ఉత్పత్తులు దేశవ్యాప్తంగా అమ్మేలా ఏర్పాటు చేస్తామని అన్నారు. పాల ఉత్పత్తులను పెంచడం ద్వారా మదిర నియోజకవర్గ మహిళలు 1000 కోట్లు సంపాదించేలా చర్యలు తీసుకుంటామని ఈ విధంగా 5 ఏళ్లలో 5000 కోట్లు సంపాదించాలని ఆకాంక్షించారు.ఇందుకు రాష్ట్రంలోనే మధిర నియోజకవర్గం లో ప్రాథమిక పునాది పడిందని అన్నారు. ఈ ఏడాది 20 వేల మంది మహిళలకు గేదలను పంపిణీ చేస్తామని వచ్చే ఏడాది మరో 20 వేల మందికి, ఆ తర్వాత మిగిలిన 20వేల మందికి గేదెలను పంపిణీ చేస్తామన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, డిప్యూటీ ఒక ఆశయం తో మధిర నియోజకవర్గంలో చేపట్టిన ఇందిరా మహిళా డెయిరీ విజయవంతానికి దిశానిర్దేశం చేస్తున్నారన్నారు. పశుసంవర్ధక, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖలు కలిసికట్టుగా ప్రాజెక్టును విజయవంతం చేయాలన్నారు.గేదెల కొనుగోలు,పశుగ్రాసం,సంరక్షణ అన్నిటికీ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నామన్నారు. గేదెలు లబ్ధిదారుల సమక్షంలో, లబ్ధిదారు ఆమోదంతో ఎలాంటి అవకతవకలు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ఇన్సూరెన్స్, ఆరోగ్య సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టామన్నారు. ఎక్కడ ఎక్కువ రేట్ వస్తే, అక్కడే పాలు అమ్ముకోవాలన్నారు. బిఎంసివి ల ఏర్పాటుకు 2.20 కోట్లు మంజూరుచేసినట్లు, బల్క్ మిల్క్ చిల్లింగ్ యూనిట్లు అన్ని మండలాల్లో ఏర్పాటుచేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.గేదెలు మావి, వీటి బాధ్యత మాది అని లబ్దిదారు భావించాలన్నారు. ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని వర్గాలకు యూనిట్లు మంజూరు చేస్తామన్నారు. ఇందిరా మహిళా డెయిరీ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఉన్నతంగా ఎదగాలన్నారు.మొదటి బ్యాచ్ క్రింద 238 ఎస్సి లబ్ధిదారులకు గేదెలు విజయవంతంగా కొనుగోలు చేసి, పాల ఉత్పత్తి తో ఆర్థికంగా బలపడుతున్నందుకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ,కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా సహకార అధికారి గంగాధర్, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసాచారి, ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు విజయ చందర్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి నియోజకవర్గంలో కల్లూరు కు కొంగొత్త సబ్ కలెక్టరేట్...

(మొదటి పేజీ తరువాయి...)

త్వరలో భేటీ అయ్యి, ఈ నూతన ప్రాజెక్టుకు సీఎం ఆమోదం కోరనున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల సబ్ కలెక్టర్ కు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ భూములు, ఎన్ ఎస్సీ పీ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆక్రమణలో ఉన్న చెరువులకు విముక్తి, భూ ఆక్రమణల తొలగింపు, చెరువుల సుందరీకరణకు ఆదేశించారు.10ఎకరాల్లో రూ.49 కోట్ల వ్యయంతో ప్రాజెక్ట్.కల్లూరు మండలంలో పది ఎకరాల భూమిలో రూ.49 కోట్ల అంచనా వ్యయంతో ఈ సబ్ కలెక్టరేట్ సముదాయం నిర్మించనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఇందులో సబ్ కలెక్టరేట్ ప్రధాన భవనం, విభాగాల కార్యాలయాలు, సమావేశ మందిరాలు, రికార్డు గదులు, పార్కింగ్ స్థలాలు, హరిత వాతావరణం వంటి అన్ని ఆధునిక సౌకర్యాలతో నిర్మించనున్నారు. క్యాంప్ ఆఫీస్ మరియు రెసిడెన్స్కు రూ.2.50 కోట్లు సబ్ కలెక్టర్ కార్యాలయం నిర్మాణానికి ప్రత్యేకంగా ప్రతిపాదనలు తయారుచేశారు. ప్రాజెక్టు వివరాలను సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ మంత్రి తుమ్మలకు సమర్పించారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రతిపదనలు మంత్రి సమర్పించనున్నారు.ప్రజలకు పరిపాలన చేరువే లక్ష్యం ప్రజలకు ఒక్కచోటే అన్ని ప్రభుత్వ శాఖల సేవలు పొందగలిగేలా పరిపాలన చేరువ కావాలి అనే ఉద్దేశంతోనే ఈ ప్రణాళికను రూపొందించినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఆదాయ, వ్యవసాయం, పంచాయతీరాజ్, పౌర సరఫరాలు, మహిళా సంక్షేమం, విద్య తదితర శాఖల డివిజన్ కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో పనిచేయనున్నాయి.చెరువులకు పూర్వవైభవం ఐదు మండలాల్లో అభివృద్ధి. సత్తుపల్లి, కల్లూరు, వేంసూరు, పెనుబల్లి, తల్లాడ మండలాల్లో ఉన్న చెరువుల పునరుద్ధరణకు మంత్రి తుమ్మల ప్రత్యేక దృష్టి సారించారు. ఈ చెరువులను మోడల్ చెరువులు గా తీర్చిదిద్దాలని, వాటి అభివృద్ధికి సంబంధిత శాఖల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. చెరువుల పరిరక్షణ బాధ్యతను సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ స్వయంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. వేశ్యకాంతుల చెరువుకు సర్వే ఆదేశం సత్తుపల్లి మండలంలోని వేశ్యకాంతుల చెరువు పై సర్వే చేపట్టి, చెరువును పరిరక్షించాలని మంత్రి తుమ్మల సూచించారు. చెరువు భూములకు కబ్జాల నుంచి విముక్తి కలిగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వేంసూరు మండలం కుంచపర్తి గ్రామంలో గ్రామ రాశి భూములపై సర్వే చేపట్టి, వాటిని కబ్జాదారుల నుండి రక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వ భూముల రక్షణకు స్పష్టమైన ఆదేశాలు ప్రభుత్వ, ఎన్ ఎస్ పి భూములను కబ్జాల నుంచి కాపాడాలి. ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉన్న భూములకు చట్టపరంగా విముక్తి కల్పించాలి . భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలి" అని మంత్రి తుమ్మల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సీఎం రేవంత్ తో భేటీకి సిద్ధమైన మంత్రి తుమ్మల కల్లూరు మోడల్ సబ్ కలెక్టరేట్ నిర్మాణం, చెరువుల అభివృద్ధి ప్రణాళికలు, భూ పరిరక్షణ చర్యలపై మంత్రి తుమ్మల త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డిని కలిసి, సమగ్ర నివేదిక సమర్పించనున్నారు.పరిపాలనా వ్యవస్థలో కొత్త దిశ కల్లూరు లో ప్రతిపాదిత మోడల్ సబ్ కలెక్టరేట్ నిర్మాణం అమల్లోకి వస్తే, ఇది రాష్ట్ర పరిపాలనా వ్యవస్థలో కొత్త దిశను సూచించే నమూనాగా నిలుస్తుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ప్రజలకు సమగ్ర సేవలందించే ఈ సముదాయం భవిష్యత్తులో ఇతర జిల్లాలకు ప్రేరణగా మారనుంది.

## మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మందాడి ఇజ్రాయిల్



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి :** తిరుమలాయపాలెం మండల ప్రజానీకానికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మందాడి ఇజ్రాయిల్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దీపాల పండుగ అంధకారంపై వెలుగుని చెడుపై మేలు గెలిచిన సంకేతమని ఈ పర్వదినం ప్రతి ఇంటా ఆనందం సుఖశాంతులను నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఐక్యతతో ఆనంద ఉత్సవాలతో ఈ పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పేదలు నిరుపేదలు స్త్రీలు పిల్లలు అందరికీ వెలుగులు పంచే దీపావళి పర్వదినం సామాజిక సమానత్వానికి ప్రతిగా నిలవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మండలంలోని ప్రజలకు అభివృద్ధి ఆరోగ్యం సంతోషం కలగాలని కోరిన మందాడి ఇజ్రాయిల్ ఈ సందర్భంగా ప్రజలతో స్వయంగా కలిసి దీపాలు వెలిగించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అయ్యప్ప ఆలయ దశమ వార్షికోత్సవ కరపత్రం ఆవిష్కరించిన మానస నాని



**సత్తుపల్లి అక్టోబర్19(ప్రజా జ్యోతి)** శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం సత్తుపల్లి దశమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ వారిచే ముద్రించిన కరపత్రాన్ని ఆదివారం దేవాలయ ప్రాంగణంలో మానస నాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 30వ తేదీ సత్తుపల్లి శ్రీ హరిహరాత్మజా అయ్యప్ప స్వామి దేవాలయ దశమ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, మహా పడిపూజ కార్యక్రమం కేరళ తంత్రి బ్రహ్మశ్రీ మధుసూదనన్ నంబూద్రి , ఆలయ అర్చకులు శ్రీ వెంకట సురేష్ ఆచార్యులు చే నిర్వహించబడుతుందని, ఈ మహా పడిపూజ కార్యక్రమంలో దీక్షాదారులు, భక్తులు పాల్గొని అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందాలని కోరారు. అక్టోబర్ 30వ తేదీ జరిగే మహా పడిపూజ కార్యక్రమానికి 10వేల మంది దీక్షా దారులు భక్తులకు ఏర్పాటు చేస్తున్నట్టుగా ఆలయ కమిటీ కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షులు శ్రీ ద్రోణంరాజు మల్లికార్జునశర్మ గురు స్వామి, భీమిశెట్టి శ్రీనివాసరావు, ఉడతనేని మధు, కొత్తూరు కోటేశ్వరరావు, మిరియం సురేష్, మట్ట శివ, తదితరులు ఉన్నారు.

## నిరుద్యోగులు మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి ఎమ్మెల్యే రాగమయి

- 3వేల మంది నిరుద్యోగులకు ఉపాధి.




**సత్తుపల్లి అక్టోబర్19 (ప్రజాజ్యోతి) :** ఈనెల 26న జరిగే మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఈనెల 23,24,25 తారీకుల్లో స్థానిక క్యాంప కార్యాలయంలో ఫ్రీ ఇంటర్వ్యూ, కోచింగ్ నిర్వహిస్తున్నామని, 26వ తేదీన రాణి సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ లో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ మెగా జాబ్ మేళా కు నిరుద్యోగుల 10వ తరగతి ఆపైన చదివిన విద్యార్థులు హాజరు కావచ్చు అని, సుమారు 50 కంపెనీలు, మూడు వేల మందికి ఉపాధి అవకాశం కల్పించే విధంగా జాబ్ మేళాను ఏర్పాటు చేశామని, దీనిని సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం05:00 గంటల వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని అన్నారు. నిరుద్యోగులు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్థిర పడాలని కోరినారు. హైదరాబాద్ లాంటి పట్టణాలకు వెళ్లకుండా ఇక్కడే ఉద్యోగాలు సంపాదించుకోవచ్చు అని తెలిపారు.

## మోరంపూడి మృతికి మట్టా దయానంద్ నివాళి



**సత్తుపల్లి అక్టోబర్19 (ప్రజాజ్యోతి)** పట్టణానికి చెందిన మోరంపూడి సత్యవర్ధన్ రావు గత కొంతకాలం నుంచి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆదివారం ఆయన మృతి చెందినారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని ఓదార్పునిచ్చారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రామ శ్రీను ను పరామర్శించిన మంత్రి తుమ్మల



**పాలేరు ఆర్సీ అక్టోబర్ 19 ప్రజాజ్యోతి** కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు రామా శ్రీనివాసరావు ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. శ్రీను తల్లి కళావతి ఇటీవల మృతి చెందారు. ఈసందర్భంగా కళావతి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, పీసీసీ కార్యదర్శి మద్దినేని బేబి స్వర్ణకుమారి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వా ల్ల దుర్గ ప్రసాద్, పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అఖిల భారత ప్రజాతంత్ర మహాసభను జయప్రదం చేయండి... మాచర్ల భారతి

**సత్తుపల్లి, అక్టోబర్19 (ప్రజాజ్యోతి):** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం సత్తుపల్లి డివిజన్ మహాసభ ఈనెల 27న సత్తుపల్లి పట్టణంలో జరిగే మహాసభను జయప్రదం చేయాలని ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక రావి వీర వెంకయ్య భవనంలో మహిళా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళల సమాన హక్కుల కోసం, విద్య, బాల్య వివాహాల నిషేధం, ఆస్తి హక్కు చట్టం, వరకట్న వేధింపుల నిరోధానికి ఐపిసి 498 ఎ సెక్షన్, కేంద్ర,రాష్ట్ర మహిళా కమిషన్లు, ద్రోహింస నిరోధక చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం, స్థానిక సంస్థల 50% రిజర్వేషన్లు తదితరాల కోసం మహిళా సంఘం ఆధ్వర్యంలో మహత్తరమైన పోరాటాలు చేసి హక్కులు సాధించుకుందన్నారు.చీప్ లిక్కర్ ప్రవేశపెట్టడానికి వ్యతిరేకిస్తూ పోరాడి, దానిని నిలువరించడంతోపాటు, లక్షల సంఖ్యలో ఉన్న ఇంటి పని వారిని సంఘటితపరిచి స్నేహ ఇంటి పని వాళ్ళ సంక్షేమ సంఘం ఏర్పాటు చేసి, కనీస వేతన చట్టం సాధించిందన్నారు. పని హక్కు, ఆహార భద్రత, మద్యం, ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టం తదితర అంశాలపై వేలాదిమంది మహిళలను కూడగట్టి హక్కులను సాధించుకుందన్నారు. మహిళలపై పెరుగుతున్న హింస, అభద్రత, నిరుద్యోగం, తగ్గుతున్న స్త్రీ, పురుష నిష్పత్తి, విద్య – వైద్యం ప్రజలందరికీ అందుబాటులో లేకపోవడం, పెరుగుతున్న నిత్యవసరాల ధరలు, వారిని సమస్యల సుడిగుండంలోకి నెట్టివేస్తున్నాయి అన్నారు. మహిళలను మళ్లీ నాలుగు గోడలకు పరిమితం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తిరోగమన విధానాలు ముందుకు చేస్తున్నాయి. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పదేళ్ల కాలంలో మహిళలు, మైనార్టీలు, దళితులు, అట్టడుగు వర్గాలకు భద్రత కరువైందన్నారు. మహిళలపై పెరుగుతున్న వేధింపులు, అత్యాచారాలు, హింస సమాజాన్ని సవాల్ చేస్తున్నాయన్నారు. మేజర్ లైన యువతి యువకులు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కును కాలుస్తూ , కుల దురహంకర హత్యలు పెరుగుతున్నాయి అన్నారు. పేదల నడ్డి విరుస్తున్న మైక్రో ఫైనాన్స్ సంస్థలు పుట్టగొడుగుల్లా విస్తరిస్తున్నాయన్నారు. లక్షల సంఖ్యలో ఉన్న డ్వాక్రా మహిళల సమస్యలు నిత్య నూతనంగా ఉన్నాయన్నారు. సమాజంలో స్త్రీలు, బాలికల పైన హింస, అత్యాచారాలు ఆగాలంటే, కఠినమైన చట్టాలతో పాటు, సామాజిక వ్యవస్థలు మార్పు రావాలన్నారు. నయా ఉదార వాదం పెంచి పోషిస్తున్న వినిమయ సంస్కృతిపై యుద్ధం చేయాలన్నారు. శీలం కరుణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సత్తుపల్లి, పెనుబల్లి, సత్తుపల్లి టౌన్, తల్లాడ మండల అధ్యక్ష కార్యదర్శులు జాజిరి జ్యోతి, మిట్టపల్లి నాగమణి, చెరుకు కుమారి, లలిత, లక్ష్మి కుమారి, పాకల పాటి ఝాన్సీ, బండి సత్యవతి, రజిని, పుష్పవల్లి, ప్రభావతి, రైతు సంఘం జిల్లా నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అరెస్టులు కాదు జీతాలు పెంచండి

- గిరిజన హాస్టల్ లలో పనిచేసే ఔట్సోర్సింగ్,డైలీ వేజ్ వర్కర్ల జీతాలను పెంచాలి
- ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ బాజీ బాబా



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక హాస్టల్ లలో పనిచేసే గిరిజన కార్మికులు తమ జీతాలు పెంచాలని గత 38 రోజులుగా సమ్మె చేస్తున్న వారికి న్యాయం చేసే విధంగా ఖమ్మం జిల్లాలోని మంత్రులు చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా ఆరోపించారు.తమ గోడును తెలియజేసేందుకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టినందుకు అరెస్టు చేయడం దురదృష్టకరమని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం 15,600 ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఐ టి డి ఏ పరిధిలో పనిచేస్తున్న ఈ కార్మికుల పట్ల వివక్షత ప్రదర్శించటం సరైనది కాదని ఆయన అన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబాలకు చెందిన ఈ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చే వేతనం ఏ విధంగా సరిపోతుందని,వేతనాలు పెంచి వారిని ఆదుకోవాలని అదేవిధంగా రోజుకు 16 గంటలు పని చేస్తున్న ఈ కార్మికుల పట్ల ప్రభుత్వం త్వరలో చూపి వెంటనే వేతనాలు పెంచాలని, తగిన న్యాయం ఈ కార్మికులకు చేయాలని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ పక్షాన తాము డిమాండ్ చేస్తున్నామని, కార్మికుల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న సిఐటియు కి మద్దతుగా ఉంటామని వారి పోరాటంలో కలిసి పనిచేస్తామని ఆయన తెలియజేశారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- 20 సంవత్సరాల తర్వాత అపూర్వ కలయిక

**పాలేరు ఆర్సీ అక్టోబర్ 19 ప్రజా జ్యోతి** కూసుమంచి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000 నుండి 2005 వ సంవత్సరం లో 10వ తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు స్థానిక పాఠశాలలో ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత వారితో పాటు చదువుకొని మృతి చెందిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సంతాప సూచకంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 20 సంవత్సరాల తర్వాత కలవడంతో చిన్ననాటి జ్ఞాపకాలను వేసుకున్నారు. వివిధ రంగాలు, ఉద్యోగాలు, వ్యాపారాలు, ఇతర రంగాల్లో స్థిరపడిన అలనాటి విద్యార్థులు ఒకచోట చేరి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆనందంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఆటపాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆనందంగా గడిపారు. అనంతరం తమకు విద్య నేర్పిన గురువులకు శాలువాలతో సన్మానించి మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తాజా పరిస్థితులను, కుటుంబ వివరాలను సభా వేదికగా పంచుకున్నారు. అనంతరం విద్యార్థులను క్లాస్ రూమ్ లో కూర్చోబెట్టి ఉపాధ్యాయులు పాఠాలు చెప్పి గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు సహం పక్తి బోజనాలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామానుజాచార్యులు, ఆశ, సత్తార్ బేగం, రవి, సురేందర్ రెడ్డి, నరసింహారావు, స్కూల్ అటెండర్ రమేష్, పూర్వ విద్యార్థులు బానోతు కృష్ణ, దామల రాజు, అర్వపల్లి





నరేష్, నాగేశ్వరరావు, పడిశాల వినయ్, దామల్ల నరేష్, సతీష్, స్వామి, పిడియాల రామ్, లక్ష్మణ్ స్వరూప, సునీత, రజిని, రేణుకా, స్రవంతి, ధనలక్ష్మి, ఉమ, భవాని, అనూష, శారద, కీర్తి, ప్రత్యూష, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి..

- అన్నారుగూడెం గ్రామ కార్యదర్శి వెంకటేశ్వరరావు..



**తల్లాడ, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి న్యూస్):** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ప్రజలంద రూ దీపావళి పర్వదినాన్ని జరుపు కుంటారని తల్లాడ మండలం అన్నా రుగూడెం గ్రామ కార్యదర్శి వెంకటే శ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ దీపావళి పండగ ప్రజలందరి జీవితాల్లో వెలు గులు నింపాలని ఆకాంక్షించారు. పండుగను ప్రశాంత వాతావరణం లో జరుపుకొని, కాలుష్యాన్ని నివారించి, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆయు రారోగ్యాలతో, పాడిపంటలతో ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా తల్లాడ మండల ప్రజలందరికీ, అన్నారుగూడెం గ్రామ ప్రజలకు ఆయన పేరుపేరునా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## నక్షత్ర టౌన్షిప్ బ్రౌచర్ ఆవిష్కరించిన తుమ్మల యుగంధర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** ఖమ్మం లోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ ఐన శ్రీనిధి ఎంక్లేవ్ నూతన వెంచర్ నక్షత్ర టౌన్షిప్ బ్రౌచర్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఆవిష్కరించి శ్రీనిధి సంస్థ అనేక ప్రాంతాల్లో వేసిన వెంచర్లకు మంచి స్పందన లభించిందని అలాగే కస్టమర్లకు మంచి ఆదాయం వచ్చే విష యంలో శ్రీనిధి ఆలోచించిం చి ఏ ఏ ప్రాంతంలో అభివృద్ధి కి అవకాశం ఉందో అక్కడ వెంచర్లు వేసి కస్టమర్లకు మంచి లాభాలు తెచ్చే విధంగా తమ ప్రణాళికను సిద్ధం చేసుకుంటారని ఇలాంటి వెంచర్లు ఖమ్మం మొత్తం విస్త రించి రియల్ ఎస్టేట్ లోనే ఖమ్మం జిల్లా మొదటి స్థానం లో ఉండాలని ఆకా క్షించారు.సంస్థ అధినేత డాక్టర్ తుమ్మల యుగంధర్ ని శాలువాతో సత్క రించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్య క్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వర రావు,మార్కెట్ యార్డ్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు,ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల ఏడుకొండలు, శ్రీనిధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వున్నం జగన్,సంక్రాంతి నాగేశ్వర రావు,అక్కినేని పూర్ణ 15వ డివిజన్ కార్పొ రేటర్ రావూరి సైదాబాబు,తాళ్లూరి గిరి పాల్గొన్నారు.

## దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి..

- లక్ష్మీ కన్స్ట్రక్షన్స్ అధినేత వట్టికొండ శ్రీనివాసరావు..



**తల్లాడ, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి న్యూస్):** దీపావళి పండగ ప్రజలం దరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని లక్ష్మీ కన్స్ట్రక్షన్స్ అధినేత వట్టికొండ శ్రీనివాసరావు ఆకాంక్షించారు. ఆది వారం ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజ యానికి ప్రతీకగా ప్రజలం దరూ దీపావళి పర్వది నాన్ని జరుపుకుంటారని పేర్కొన్నారు. పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకొని, కాలు ష్యాన్ని నివారించి, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా కన్స్ట్రక్షన్స్ కార్మికులకు, ప్రజలందరికీ ఆయన పేరుపేరునా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## తల్లాడలో ఘనంగా ముస్లిం సోదరుల గ్యార్ మీ పండుగ వేడుకలు



**తల్లాడ, అక్టోబర్ 19 (ప్రజా జ్యోతి న్యూస్)..** తల్లాడ పట్టణంలోని పాత వెలుగు ఆఫీస్ సమీపంలో పీర్ల దర్గా వద్ద ఆదివారం యాకుబ్ షావలీ గ్యార్ మీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు, మహి ళలు జెండాలను చేతబట్టి తల్లాడ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. తల్లాడ పట్టణంలో మేళ్ల తాళాలు, డప్పు వాయిద్యాలతో జెండాలు పట్టుకొని ర్యాలీ నిర్వ హించారు. ముస్లిం సోదరులు తమ పండగ ఆవశ్యకతను, ఐక్యతను చాటుతూ ప్రతి ఏడాది పండుగ వేడుకలు జరుగుతాయని పీర్ల ముజావర్ షేక్ ఈసూబ్ తెలి పారు. ఆరోగ్యంగా ఉండేందుకు, సంతాన ప్రాప్తి కలిగేందుకు ఈ పండగ యొక్క ఆవశ్యకత ఉంటుందని వెల్లడించారు. అనంతరం అందరూ కలిసి సంహపక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు షేక్ మస్తాన్, బడే మియా, చాంద్ పాషా, నాగులుమీరా, ఖాన్, నాగులు, మెహరాజ్, అక్బర్, రఫీ, షరీఫ్ పాషా, బాషా, బాబు, మదార్, నజీర్, బాజీ, డాక్టర్ సైదా, చాంద్ పాషా,షేక్. పాషా, బుడే, ఆటో జానీ, యాకూబ్ పాషా లాలా, షేక్ పై జాన్,షేక్ నన్నబచ్చే,తదితరులు పాల్గొన్నారు.

## ఈత అనేది సకల ఆరోగ్య ప్రదాయిని..



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ఖమ్మం నాగార్జున సాగర్ ఎడమ కాలువ ఈత సంగం ఆధ్వర్యంలో ఆదివారం తెల్దారుపల్లి నుండి దానవాయిగూడెం వరకు భారీ ఈత ర్యాలీ నిర్వహించడం జరిగింది.12కిలోమీటర్లు దూరం జరిగిన ఈత ర్యాలీ లో 3సంవత్సరాల చిన్నారుల నుండి 70సంవత్సరాల వయసు గల వృద్ధులు ఉత్సా హంగా పాల్గొన్నారు.ప్రతి రోజు ఈత కొట్టడం వల్ల మంచి శరీర సౌష్టవం తో పాటు అనారోగ్య సమస్య లకు దూరంగా ఉండొచ్చు అని ఈత మిత్రులు తెలిపారు . ముఖ్యంగా యువత ను ఈత వైపు మళ్లించేందుకు ప్రతి సంవత్సరం ఈత ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఆదివారం తెల్దారుపల్లి నుండి ప్రారంభమై గొల్లగూడెం, ముత్తగూడెం, పల్లెగూడెం మీదుగా దానవాయిగూడెం వరకు 12కిలోమీటర్లు ఈత కొడుతూ ర్యాలీ నిర్వహించడం జరిగింది అన్నారు.ఈత సంఘ అధ్యక్షులు చాగంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈత నేర్చుకోవాలని అన్నారు . 200మంది ఈ ర్యాలీ లో పాల్గొన్నారు.ఈ ఈత కార్యక్రమం లో లెఫ్ట్ కానల్ స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు చాగంటి వెంకటేశ్వరావు, సంఘం సభ్యులు గోపాలపురం వెంకటాచారి, బండి వెంకటేశ్వ రావు, మండేపూడి వెంకటేశ్వరావు,అనుమోలు రామిరెడ్డి, కొమ్ము విజయ్ చందర్,బోజెడ్డ ప్రభాకర్ రావు,టేకుమట్ల హుస్సేన్, ప్రింట్ ప్రసాద్, సత్యనారా యణ, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఉబ్బన అశోక్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మట్టా..



**కల్లూరు అక్టోబర్ 19 ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపాలిటీ అంబేద్కర్ నగర్ కాంగ్రెస్ నాయకులు ఉబ్బన దేవదాసు కుమారుడు ఉబ్బన అశోక్ యొక్క దశదిన కర్మకు హాజరై పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, ధైర్యం చెప్పిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయాన్ విజయ్ కుమార్. ఈ కార్యక్ర మంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ తొట్టి ఆనందబాబు, జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు అంబేద్కర్ నగర్ నాయకులు దామల రాజు, దామల సురేష్, బైర్ల కాంతారావు, ఉబ్బన రాంబాబు, మరియు కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు తక్కెళ్ళపాటి ప్రసాదు, నోటి కృష్ణారెడ్డి, మూకర విజయ రావు, కుసునూరు బాల నాగేశ్వరావు, ఎస్.కె తురాబ్ ఆలీ, కుంచాల గురవయ్య, జంగా నరసింహారావు, కుంచాల వీరయ్య ఆళ్లకుంట నరసింహారావు, మేకల రవికుమార్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## మండలంలో మొదలైన దీపావళి హడావుడి

- ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఏర్పాట్లు



**వేంసూరు:అక్టోబర్ 19 (ప్రజాజ్యోతి)** మండలం లో దీపావళి హడావుడి ఒకరోజు ముందుగానే ప్రారంభం అయ్యింది. దుకాణాలు దీపావళి టపాసులతో మెరిసి పోతున్నాయి. దీపావళి పండుగ అన్ని మతాలు వారు చాలా ఘనంగా జరుపుకుం టారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు బాణ సంచా కాల్చుకొని చాలా సంబ రాలు చేస్తారు ఇందుకోసమేనా చాలా దుకాణాలు మండల పరిధిలో వెలిసాయి. దుకాణం నిర్వహించే యాజమాన్యం ప్రమాదాలు జరగకుండా ఏర్పాట్లు చేసుకొ న్నారు

## ప్రజల జీవితాల్లో దీపావళి వెలుగులు నింపాలి

- ఎర్రుపాలెం మండలం సినియర్ కాంగ్రెస్ నాయకులు యరమల పూర్ణచంద్రారెడ్డి



**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి:** ఎర్రు పాలెం మండల ప్రజల జీవితాల్లో దీపావళి పండుగ కోటి కాంతులు నింపాలని భీమవరం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యరమల పూర్ణచంద్రా రెడ్డి ఆకాంక్షించారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్ట శక్తుల మీద దైవశక్తి సాధించిన విజ యానికి దీపావళి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన ఎర్రుపాలెం మండల ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. పండుగను కుటుంబ సభ్యులతో సంతోషభరితంగా, ఆనందోత్సవాలతో జరుపుకోవాలని సూచించారు. టపాసులు కాల్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా చిన్నపిల్లలు బాణాసంచా కాల్చేటప్పుడు తల్లిదం డ్రులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. సురక్షిత మైన పద్ధతుల్లో పండుగను జరుపుకోవడంతోపాటు ప్రమాదాలను నివారిం చుకోవాలని, పర్యావరణానికి హాని కలిగించే టపాసులు ఉపయోగించ కుండా హరితదీపావళి జరుపుకోవాలని పూర్ణచంద్రారెడ్డి పిలుపునిచ్చారు.

## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి..

- ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ప్రజలందరూ జరుపుకునే పండుగ దీపావళి అని ఎరుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు . ఆయన మాట్లాడుతూ దీపావళి పండగ ప్రజలందరి జీవితాల్లో నూతన వెలుగులు తీసుకొచ్చే గొప్ప పండుగని ఈ పండుగ హిందువులతో పాటు జైనులు బౌద్ధులు సిక్కులు ఇతర మతస్తులు జరుపుకునే పర్వదినమే దీపావళి అని . ఈ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకొని, కాలుష్యాన్ని నివారించి, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఎర్రుపాలెం మండల ప్రజలందరికీ, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభిమానులకు ఆయన పేరుపేరునా దీపావళి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## పేద కళాకారినికి దక్కిన అరుదైన గౌరవం

- డిడి యాదగిరి ఛానల్ నిర్వహించిన మీ ఆట మా పాట కార్యక్రమానికి మొదటి బహుమతి అందుకున్న కొమ్ము రమ



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 19, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడ్ గ్రామానికి చెందిన జానపద కళాకారిని కొమ్ము రమాకు అరుదైన గౌరవం దక్కడంతో జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. చిన్నతనం నుంచే కలను మమకారంగా మార్చుకొని జానపద కళాకారిని గా జీవనాధారం తన ప్రతిభను ఇప్పుడు రాష్ట్రస్థాయిలో పేరు తెచ్చుకున్నారు. ఇటీవల కాలంలో డిడి యాదగిరి ఛానల్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆటపాట కార్యక్రమం నిర్వహించడంతో. ఈ కార్యక్రమానికి కొమ్ము రమ పాల్గొని అద్భుత ప్రదర్శనతో మొదటి స్థానాన్ని సొంతం చేసుకున్నారు. గ్రామీణ జీవితంలోని జానపద సౌందర్యాన్ని ప్రతిబింబించే రమా పాటలు డప్పులు, నృత్యాలు, ప్రేక్షకులు మంత్ర ముగ్ధులు చేశాయి. పల్లెల సంస్కృతిని ప్రతిబింబిస్తూ భాషాభానితో మమేకమై ప్రజల మనసులను తాకిన ఈ కళాకారిని ప్రతిభకు న్యాయమూర్తులు కూడా ప్రశంసలు కురిపించారు. ఈ విజయానికి గుర్తింపుగా, ఖమ్మం నగరం ఆర్టిఐ కమిషన్ పీవీ శ్రీనివాస్. ఆధ్వర్యంలో రమాకు ఘన సన్మానం జరిగింది. పూలమాలలు, శాలువలు కప్పి జిల్లాస్థాయి అధికారులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ఈ సన్మాన కార్యక్రమం లో పాల్గొని ఘనంగా సన్మానించినారు. ఒక పేద కుటుంబ నేపథ్యంతో అంచలంచరుగా ఎదిగిన రమ తన కష్టసాధన తో రాష్ట్రస్థాయి గుర్తింపు పొందడం సాధారణ విషయం కాదని ఇది నిజంగా కళా ప్రేమికులకు స్ఫూర్తిగా జిల్లా వాసులు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు. కలలు కేవలం వృత్తిగా కాకుండా జీవిత ధ్యేయంగా తీసుకున్న రమ వంటి కళాకారులు సమాజానికి ప్రేరణగా నిలుస్తారని స్థానికులు ప్రశ్నించారు. జానపద కళల నుంచి వెలువడిన ఈ వెలుగుల రేఖ ఇప్పుడు రాష్ట్రస్థాయిలో ఖమ్మంకు గర్వకారణమైంది. ఇంతటి గొప్ప అవకాశం వచ్చినందుకు కొమ్ము రామ తన సంతోషం వ్యక్తం చేశారు.

# పేరుకు పెద్ద గ్రామపంచాయతీ

# కానీ... స్మశానానికి దారి లేదు

- సుబ్లేడ్ మాల పల్లి స్మశాన వాటికకు దారి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న 120 గడపల ప్రజలు.

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 19, ప్రజా జ్యోతి :** తిరుమలయపాలెం మండల పరిధిలోని ఒకప్పుడు ఆదర్శ గ్రామంగా పేరు సంపాదించిన సుబ్లేడు గ్రామ పంచాయతీలోని ఎస్సీ మాల కాలనీ అధికారుల నిర్లక్ష్యం, అలసత్వం, పేరుకు పెద్ద గ్రామ పంచాయతీ, పంచాయతీలోని మాల పెల్లి స్మశానవాటికకు వెళ్లే దారి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు ఆధునిక సదుపాయాల పేరుతో పెద్ద ప్రాజెక్టులు వస్తుంటే మరోవైపు మరణించిన వారిని అంతక్రియల కోసం తీసుకువెళ్లే దారి లేకపోవడం గ్రామ ప్రజలను ఆవేదనగా మారింది. సుబ్లేడ్ గ్రామంలో 120 గడపల మాల ఎస్సీ కాలనీ ప్రజలకు ఎవరైనా మరణిస్తే వారినిస్మశాన వాటికకు తీసుకు వెళ్లే దారిలో బండరాలతో నిండిన పొదల దారి మాత్రమే మిగిలింది. వర్షాకాలంలో బురదమయం, వేసవిలో దుమ్ము ఇలా సంవత్సరం పొడవునా ఇబ్బందులు తప్పడం లేదు.

జీవించి ఉన్నప్పుడు పక్కన పెట్టారు, చనిపోయిన తర్వాత దారిని మరిచారు. అని గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్మశానానికి వెళ్లేందుకు పెద్దలు మహిళలు చిన్నారులు కూడా పాదయాత్ర తప్ప మరో మార్గం లేని పరిస్థితి. ట్రాక్టర్ కూడా వెళ్లలేని మార్గంలో మృతదేహాలను మోసుకెళ్లే దుస్థితి ఇంకా కొనసాగుతూనే ఉంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఈ గ్రామము నుండి ఎమ్మెల్యే స్థాయి నాయకులు సర్పంచులు పార్టీ నాయకులు పుట్టిన గ్రామం ఇది. అదే కులానికి చెందిన సర్పంచులు నాయకులు ఉన్నారు. నాయకులకు ఎన్నిసార్లు సమస్యను విన్నవించిన ఈ సమస్య మాత్రం మారలేదని గ్రామస్తులు వాపోతున్నారు.



### తరాలు మారాయి కానీ తలరాతలు మారలేదు.

తరాలు మారాయి కానీ తలరాతలు మారలేదని గ్రామ ప్రజలు వ్యాఖ్యలు ఇస్తున్నారు. ప్రతి ఎన్నికల్లో అభివృద్ధి హామీలు వినిపించిన వాస్తవంలో మాత్రం స్మశానదారి వంటి ప్రాథమిక సమస్యలు కూడా పరిష్కారం కాని దుస్థితి కొనసాగుతుంది.

### సుబ్లేడ్ గ్రామంలో ఎస్సీ కాలనీ డిమాండ్.

స్మశానవాటికకు పది అడుగుల వెడల్పుతో రహదారి నిర్మించాలి. పరిసర ప్రాంతాల శుభ్రత కార్యక్రమం చేపట్టాలి. స్మశానాని కి కంచే విద్యుత్ దీపాల ఏర్పాటు తక్షణమే చేయాలి. మాలపల్లి ప్రజల డిమాండ్ ఒకటే మృతులకు గౌరవం ఇచ్చే దారి ఇవ్వండి. ఇది సుబ్లేడ్ గ్రామీణ వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకొని తక్షణమే రహదారిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని రాజకీయ నాయకులను మాలకులస్తులు కోరుచున్నారు. ఇది ఒక గ్రామం సమస్య మాత్రమే కాదు గ్రామీణ వాస్తవాలో ప్రతిబింబం అధికారుల నిర్లక్ష్యం నాయకులు కలిసినప్పుడు ప్రజలు ఎంతగా నలుగుతారో చూపిస్తున్న సజీవ ఉదాహరణగా నిలుస్తుంది. మాల పెళ్లి రహదారి ఇబ్బంది పడుతున్న సుబ్లేడు గ్రామం ఎస్సీ కాలనీ ప్రజలు స్మశాన వాటిక దారికి తక్షణమే రోడ్డు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని సుబ్లేడు ఎస్సీ కాలనీ ప్రజలు వేడుకుంటున్నారు.

## కూరపాటి లక్ష్మమ్మకు పలువురు ఘన నివాళి


- కుమారుడు సీనియర్ విలేకరి విజయ్ ను పరామర్శించిన నేతలు



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 19, ప్రజాజ్యోతి :** పలు పత్రికలలో సుదీర్ఘకాలం పనిచేసి తిరుమలాయపాలెం ఆర్గాన్ రిపోర్టర్ గా విధులు నిర్వహిస్తున్న సుబ్లేడ్ గ్రామానికి చెందిన కురపాటి విజయ్ తల్లి అనారోగ్యంతో మృతి చెందగా స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న స్థానిక సుబ్లేడ్ గ్రామవాసి బీరోలు సొసైటీ చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్, సిపిఐ జిల్లా నాయకులు కార్పొరేటర్ బి జె క్లైమెంట్ , మాజీ డిప్యూటీ కలెక్టర్ గులగట్టు ఎల్లయ్య, రిటైర్డ్ లెక్చరర్ కె.వి రత్నం సుబ్లేడ్ గ్రామం లోని ఆమె నివాసంలో మృతదేహంపై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు కుమారుడు జర్నలిస్ట్ విజయ్ ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఆదివారం మధ్యాహ్నం జరిగిన లక్ష్మమ్మ అంత్యక్రియలలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూరపాటి విజయ్ తో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఒక దళిత కుటుంబంలో జన్మించిన ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని ఒక ఉన్నతమైన స్థానాన్ని స్థాపించారని కులమతాలకు అతీతంగా అందరి ప్రేమ అభిమానాలు సంపాదించిన విజయ్ కుమార్ కు మాతృ వియోగం కలగడం విచారకరమని వారు తెలిపారు ఆమె భౌతిక కాయానికి నివాళులర్పించిన పలువురు ప్రముఖులు చిలక బత్తిని కనకయ్య, మెంటం వెంకటేశ్వర్లు, గండమల్ల సుందర్, బత్తుల వెంకటనారాయణ రావు, తిరుమలాయపాలెం స్థానిక జర్నలిస్టులు కుటుంబ సభ్యులు తదితరులు నివాళులర్పించారు.

## మధిర నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మల్లు భట్టి విక్రమార్క

- మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు



**మధిర, ప్రజాజ్యోతి:** మధిర నియోజకవర్గంలో హ్యామ్ పద్ధతిలో R&B రోడ్ల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించినతెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ భట్టి విక్రమార్క కు మధిర ప్రాంత ప్రజలు తరపున మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో భట్టి విక్రమార్క ఎన్నడూ లేనంత విధంగా అభివృద్ధి పనులను చేపట్టారని ఈ క్రమంలోనే మధిర పట్టణానికి 4 లేన్ అవుటర్ రింగ్ రోడ్ నిర్మాణం,మధిర – ఎర్రుపాలెం రోడ్, మరియు .రాయపట్నం వంతెన నుండి మోటమర్రి రైల్వే స్టేషన్ రోడ్,ఖమ్మం – బోనకల్ రోడ్, మధిర – తుటికుంట్ల రోడ్, .మధిర – నందిగామ రోడ్‌లను రోడ్లు మరియు భవనాల శాఖ ద్వారా హ్యామ్ (హెచ్ఏఎం) పద్ధతిలో పటిష్ఠపరుస్తూ, విస్తరణకు కొన్ని కోట్ల రూపాయలు నిధులను ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేశారని బండారు నరసింహారావు పేర్కొన్నారు